జహీరాబాద్ సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

జహీరాబాద్‌లో సీఎం దిష్టిబొమ్మ దహనం

కోహీర్, ఆగస్టు1: మహిళా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిలపై అసెంబ్లీలో చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ గురువారం జహీరాబాద్ పట్టణంలోని 65వ జాతీయ రహదారిపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. మహిళా ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలోనే భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండప్ప, ఆత్మకమిటీ మాజీ చైర్మన్ విజయ్‌కుమార్, ఆయా మండలాల అధ్యక్షులు తట్టునారాయణ, వెంకటేశం, నర్సింహులు, రవీందర్, మాజీ కౌన్సిలర్లు నామ రవికిరణ్‌గుప్తా, బండిమోహన్, అబ్దుల్లా, నాయకులు మంజుల, పద్మజ, మచ్చేందర్, శివప్ప, హిరూ రాథోడ్, నర్సింహాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనానికి లైన్ క్లియర్

పాఠశాలలో నెలకొన్న సమస్యపై ఆరా తీస్తున్న విద్యాధికారి శ్రీనివాస్

నాగల్‌గిద్ద, ఆగస్టు 1: మండలంలోని ఉట్‌పల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో నీటి సౌకర్యం లేకపోవడంతో దాదాపు నెలరోజులుగా మధ్యాహ్నం భోజనం వండడం లేదు. దీనిపై గురువారం 'నమస్తే తెలంగాణ' దిన పత్రికలో 'మధ్యాహ్నం వండుత లేరు' అనే శీర్షికతో కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన మండల విద్యాధికారి శ్రీనివాస్, మండల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు శంకర్ పాఠశాలకు సందర్శించి సమస్యపై ఆరా తీశారు. మిషన్ భగీరథ నీరు వచ్చే వరకు పంచాయతీ కార్యదర్శికి నీటి ట్యాంకర్ ద్వారా పాఠశాలకు నీరు సరఫరా చేయాలని ఆదేశించారు. దీంతో సమస్య పరిష్కారమై మధ్యాహ్న భోజనం ఏర్పాటుకు చర్యలు చేపట్టడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

పైలేరియాపై ఢిల్లీ వైద్యుల అవగాహన

జిన్నారం: సోలక్‌పల్లిలో పైలేరియాపై అవగాహన కల్పిస్తున్న వైద్యులు

జిన్నారం, ఆగస్టు 1: సోలక్‌పల్లి గ్రామంలో పైలేరియాపై ఢిల్లీ వైద్యులు గురువారం అవగాహన కల్పించారు. జాతీయ పైలేరియా, నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా డాక్టర్ జస్టిన్, జోనల్ డైరెక్టర్ డాక్టర్ విజయ్‌కుమార్, జిన్నారం పీహెచ్‌సీ వైద్యురాలు కోమల్ ఆధ్వర్యంలో సోలక్‌పల్లిలో పైలేరియాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జోనల్ డైరెక్టర్ మాట్లాడుతూ 10, 11, 12 తేదీల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి పైలేరియా నివారణకు మాత్రలు పంపిణీ చేస్తామన్నారు. దోమకాటుకు గురికాకుండా జాగ్రత్తపడాలన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌వో బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

భోధకాలను నిలువరిస్తాం

పటాన్‌చెరు, ఆగస్టు 1: బోధకాలును నిలువరిస్తామని భానూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ దీప్తి అన్నారు. గురువారం పటాన్‌చెరు ఎంపీపీ సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అధికారులు, గ్రామ కార్యదర్శులతో బోధకాలు వ్యాధి, నివారణపై, సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన మండల ప్రత్యేక అధికారి దేవుజా మాట్లాడుతూ ఈ నెల 10 నుంచి 25వ తేదీ వరకు వ్యాధి నివారణకు ఇంటింటికీ వెళ్లి మందులు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో యాదగిరి, ఎంపీవో హరిశంకర్‌గౌడ్, ఎంఈవో పీపీ రాథోడ్, శ్రీనివాస్, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య సమస్యలు తలెత్తవద్దు

విద్యుత్‌నగర్‌లో పరిసరాలను శుభ్రం చేయిస్తున్న కమిషనర్ సంగారెడ్డి

రామచంద్రాపురం, ఆగస్టు 1: పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నట్లు తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి అన్నారు. గురువారం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని విద్యుత్‌నగర్‌ను సందర్శించి పారిశుధ్య కార్మికుల విధులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజూ ఆయా వార్డులను సందర్శిస్తూ పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా చూస్తున్నామన్నారు. పారిశుధ్య సమస్యలపై ఎవరైనా తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే సమస్యను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. తెల్లాపూర్ మున్సిపాలిటీని స్వచ్ఛ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని చెప్పారు.

శ్రమకు తగ్గ వేతనాలివ్వాలి

సిర్గాపూర్, ఆగస్టు 1: సమగ్ర శిక్షా అభియాన్‌లో పని చేస్తున్న ఉద్యోగుల శ్రమను గుర్తించి శ్రమకు దగ్గ వేతనాలు చెల్లించాలని మండలంలోని సీఆర్పీలు కోరారు. గురువారం టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాగారం శ్రీనివాస్‌కు వినతిపత్రం అందించారు. శుక్రవారం సీఎంతో జరిగే టీచర్ల సమావేశంలో తమ సమస్యలు, ఉద్యోగ భద్రతపై చర్చించాలని కోరారు. కార్యక్రమంలో పీటీఐ వెంకట్ రావు, సీఆర్పీలు శివకుమార్, శోభ ఉన్నారు.

గంజాయి సాగు చేస్తే జైలుకే..

చందర్ తండాలో పంట పొలాలను పరిశీలిస్తున్న సీఐ, ఎస్ఐ, సిబ్బంది

సిర్గాపూర్, ఆగస్టు 1: గంజాయి సాగు చేస్తే కేసు నమోదు చేసి జైలుకు పంపిస్తామని కంగ్టి పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం సిర్గాపూర్ మండలంలోని సుర్త్యా, చందర్, బిబ్యా, మున్యా నాయక్ తండాల శివారుల్లోని వ్యవసాయ భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి సాగు చేసినా, అమ్మినా, రవాణా చేసినా చట్ట పరమైన చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిలిపివేస్తామని హెచ్చరించారు. ఎవరైనా గంజాయి సాగు చేస్తే పోలీసులకు సమాచారమందించాలని కోరారు. సిర్గాపూర్ ఎస్ఐ వెంకట్‌రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

విద్యాప్రమాణాలను పెంచేందుకు కృషి

న్యాల్‌కల్, ఆగస్టు 1: కళాశాలలో విద్యా ప్రమాణాలు పెంచేందుకు శాయశక్తులా కృషి చేస్తానని నూతనంగా బాధ్యతలను స్వీకరించిన హద్నూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం సాధారణ బదిలీలో భాగంగా కంగ్టి ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి హద్నూర్ కళాశాలకు వచ్చిన బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక కళాశాల అధ్యాపకులు, సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు కళాశాలకు ధీటుగా విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అర్జున్, జగదీశ్, యాదగిరి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

కంది, ఆగస్టు 1: గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని కంది మండల ప్రత్యేక అధికారి లలితకుమారి, ఎంపీడీఓ శ్రీనివాస్ అన్నారు. గురువారం కంది ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఐసీడీఎస్, వైద్య శాఖ అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎంపీఓ మహేందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.

అక్రమ డబ్బాలను తొలిగించాలి

జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి

మునిపల్లి: లింగంపల్లిలో గురుకుల ప్రిన్సిపాల్‌తో మాట్లాడుతున్న కలెక్టర్ క్రాంతి వల్లూరి

మునిపల్లి, ఆగస్టు 1: మండలంలోని లింగంపల్లి గురుకుల పాఠశాల, కళాశాలకు సంబంధించిన స్థలంలో ఏర్పాటు చేసుకున్న డబ్బాలను వెంటనే తొలిగించాలని కలెక్టర్ క్రాంతి వల్లూరి ఆదేశించారు. గురువారం మండలంలోని లింగంపల్లి రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల, కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హాస్టల్‌కు కేటాయించిన స్థలంలో అక్రమంగా వెలసిన డబ్బాలను తొలిగించాలంటూ గతంలోనే ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏమైనా సమస్యలుంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ప్రిన్సిపాల్‌కు సూచించారు. గురుకుల పాఠశాల, కళాశాలలో చదువుకునే విద్యార్థులు ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని ఆకాంక్షించారు.

'నిమ్జ్' సందర్శన

ఝరాసంగం, ఆగస్టు 1: మండలంలోని ఎల్గోయి గ్రామ శివారులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిమ్జ్ ప్రాజెక్టులో నిర్మితమవుతున్న ప్రముఖ పరిశ్రమ వెమ్ టెక్నాలజీస్‌కు కేటాయించిన భూమిని, పరిశ్రమ యాజమాన్యంతో కలిసి గురువారం కలెక్టర్ వల్లూరి క్రాంతి పరిశీలించారు. నిమ్జ్ ప్రాజెక్టు అనుసంధానం అయ్యే రోడ్ల విధానాలను, పరిశ్రమలకు కేటాయించిన భూ వివరాలను నిమ్జ్ ప్రత్యేక అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎల్గోయి గ్రామానికి చెందిన రైతులు మాట్లాడుతూ.. నిమ్జ్ ప్రాజెక్టు కింద మొదటి విడతలో సుమారు 3,200 ఎకరాల భూమిని కోల్పోయామన్నారు. నిమ్జ్ ప్రాజెక్టు కింద భూమని సేకరించవద్దంటూ తండావాసుల కలెక్టర్‌ను కోరుతు వినతిపత్రాన్ని ఇచ్చారు. నిమ్జ్ ప్రత్యేక అధికారులు రవిందర్ రావు, నాగలక్ష్మి, జహీరాబాద్ ఆర్డీవో ఎస్.రాజు, సర్వే ఇన్‌స్పెక్టర్ భిక్షపతి, నాయబ్ తహసీల్దార్లు యాసిన్, రాజిరెడ్డి, సర్వేయర్లు లాల్‌సింగ్, నర్సింహులు, సుధాకర్, ఆర్ఐ రామరావు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

పటాన్‌చెరు, ఆగస్టు 1: రోడ్డు దాటుతున్న మహిళను క్రేన్ ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందింది. గురువారం పటాన్‌చెరులో వాల్యూ మార్ట్‌లో డ్యూటీ చేసేందుకు పట్టణంలో నివసించే అఖిల(29) వచ్చింది. రోడ్డు దాటే క్రమంలో వేగంగా వచ్చిన క్రేన్ ఆమె పైనుంచి దూసుకుపోయింది. దీంతో తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందింది. క్రేన్ వేగంగా దూసుకు వస్తుండటంతో కొందరు పక్కకు దూకి ప్రాణాలు కాపాడుకున్నారు. వాల్యూ మార్ట్‌లో అఖిల రెండు వారాల క్రితమే విధుల్లో చేరింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మహిళా సాధికారతే లక్ష్యం

కొండాపూర్, ఆగస్టు 1: మహిళా సాధికారతే లక్ష్యంగా పని చేయాలని మండల స్పెషల్ ఆఫీసర్, డీసీఈవో ప్రసాద్ అన్నారు. గురువారం జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో మిషన్ శక్తి వంద రోజుల స్పెషల్ కార్యక్రమంలో భాగంగా మండల కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అనంతరం ఎస్ఐ హరిశంకర్ పోక్సో చట్టం, సైబర్ క్రైమ్, మాదక ద్రవ్యాల నిర్మూలన వంటి అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం సమన్వయ కర్త పల్లవి, మెడికల్ ఆఫీసర్ రమామణి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్యామల, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

కానుకుంట ఆలయ కమిటీ అధ్యక్షుడిగా బాల్‌రెడ్డి

గుమ్మడిదల, ఆగస్టు1: కానుకుంట ఆలయ కమిటీ అధ్యక్షుడిగా క్యాతం బాల్‌రెడ్డిని గ్రామస్తులు ఎన్నుకున్నారు. గురువారం మండలంలోని కానుకుంటలో ఆలయ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా క్యాతం బాల్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా పలుగు గోవర్ధన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కుమ్మరి వెంకటేశ్, కార్యదర్శిగా నర్సింగ్‌గౌడ్, కోశాధికారిగా వెంకటేశ్‌గౌడ్, ఉప కోశాధికారిగా జంగిటి భిక్షపతి, ఆర్గనైజర్‌గా లక్ష్మీనర్సింహారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, సలహాదారులుగా విశాల్ గౌడ్, భార్గవచారి, గడ్డ యాదగిరి తదితరులను కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నట్లు మాజీ వైస్ ఎంపీపీ మంజులావెంకటేశ్‌గౌడ్ తెలిపారు. నూతనంగా ఎంపికైన అధ్యక్షుడిని, సభ్యులను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు.

ఆర్థికసాయం అందజేత

సంగారెడ్డి, ఆగస్టు 1: పశు సంవర్ధక శాఖలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ ఆకస్మికంగా మృతిచెందిన వెంకట్‌నర్సింహులు కుటుంబానికి టీఎన్జీవో సంఘం నాయకులు ఆర్థికసాయం అందజేశారు. గురువారం పట్టణంలోని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికంగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. వెంకట్‌నర్సింహులు భార్యకు ఉద్యోగం ఇప్పించేందుకు కృషి చేస్తామని టీఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షుడు జావీద్ అలీ, ప్రధాన కార్యదర్శి రవి తెలిపారు. ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారని, వారికి సంఘం అండగా ఉంటుందన్నారు. టీఎన్జీవోస్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు, టీఎన్జీవీఏల జిల్లా అధ్యక్షులు కసిని శ్రీకాంత్, వెంకట్‌రెడ్డి, భాస్కర్, విజయ్‌కుమార్, సర్దార్, యాదగిరి, కృష్ణ మాచారి పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలు పరిష్కరిస్తాం

అమీన్‌పూర్, ఆగస్టు 1: ఎక్కడ విద్యుత్ సమస్యలు ఉత్పన్నమైనా తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించి సమస్య లేకుండా చేస్తామని పటాన్‌చెరు డివిజనల్ ఇంజినీర్ భాస్కర్‌రావు, ఏడీ దుర్గా ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం తెలంగాణ ఎస్పీడీసీఎల్ ఆదేశాల మేరకు ఏఈ మణికంట ఆధ్వర్యంలో అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని గ్రీన్ మెడోస్ కాలనీలో విద్యుత్ సమస్యలపై అవగాహన కల్పించారు.

ఆయిల్ పామ్ సాగు చేయాలి

కోహీర్, ఆగస్టు 1: రైతులు ఆయిల్ పామ్ పంటను సాగు చేయాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి కోరారు. గురువారం కోహీర్ మండలంలోని కొత్తూర్(డి)లోని గోద్రేజ్ ఆగ్రోవేట్ సంస్థ నర్సరీలోని ఆయిల్ పామ్ మొక్కలను పరిశీలించారు. జిల్లాలో మూడు వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలను నాటాలని లక్ష్యం ఉందని తెలిపారు. ఇంతవరకు 900 ఎకరాలకు అనుమతులు ఇచ్చామని, ఏడు వందల ఎకరాల్లో సాగవుతున్నదని వివరించారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖాధికారి సోమేశ్వర్‌రావు, ఆర్డీవో రాజు, తహసీల్దార్ బాలశంకర్, ఏవో నవీన్‌కుమార్, సంస్థ ప్రతినిధులు స్వీటీ, పవన్‌కుమార్ ఉన్నారు.

మొక్కల పెంపకంపై దృష్టి పెట్టాలి

అందోల్: మొక్కలను పరిశీలిస్తున్న ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ మనోజ్

అందోల్, ఆగస్టు 1: గ్రామాల్లో నాటిన మొక్కల పెంపకంపై పంచాయతీ కార్యదర్శులు దృష్టి పెట్టాలని ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ మనోజ్ అన్నారు. గురువారం మండలంలోని రోళ్లపాడ్, మన్సాన్‌పల్లి, చింతకుంట, డాకూర్ గ్రామాల్లో ఫీల్డ్ చానల్, ఫీడర్‌చానల్, రోడ్ల నిర్మాణంతోపాటు నర్సరీ, క్రీడా ప్రాంగణాలు, బృహత్ పల్లెప్రకృతి వనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాటిన మొక్కలను సంరక్షించాలన్నారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులు, ఆరోగ్య సిబ్బందితో పలు అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి గీత, ఎంపీడీవో రాజేశ్వర్, ఎంపీవో అశోక్, పంచాయతీ కార్యదర్శి వినీత్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

కంది, ఆగస్టు 1: ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని ఎంపీడీఓ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. వన మహోత్సవంలో భాగంగా గురువారం ఎర్దనూర్‌లో మొక్కలు నాటారు. మొక్కల సంరక్షణకు ప్రత్యేక చొరవ చూపాలని సిబ్బందికి సూచించారు. కౌలంపేట్ గ్రామంలో పర్యటించి పారిశుధ్య పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీఓ మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఫుల్ సిబ్బందితో తారా కళాశాల

సంగారెడ్డి కలెక్టరేట్, ఆగస్టు 1: ఉన్నత విద్యాశాఖలో భారీగా బదిలీలు జరిగాయి. జిల్లాలోని 7 ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో 90 శాతం మంది అధ్యాపకులు బదిలీ అయ్యారు. రాష్ట్రంలోని అతిపెద్ద కళాశాలలో సంగారెడ్డి తారా ప్రభుత్వ అటానమస్ కళాశాల ఒకటి. దాదాపు నాలుగు వేల మంది విద్యార్థులు ఇక్కడ డిగ్రీ, పీజీ విద్యను అభ్యసిస్తున్నారు. గతేడాది న్యాక్ ఏ ప్లస్ గ్రేడ్ సాధించిన తారా కళాశాలకు రాష్ట్రంలోని వివిధ కళాశాలల నుంచి 31 మంది అధ్యాపకులు, నలుగురు అధ్యాపకేతర సిబ్బంది బదిలీపై వచ్చారు. గురువారం వీరందరూ కళాశాలలో రిపోర్ట్ చేశారు. ఇప్పటివరకు ఇక్కడ పని చేసిన 26 మంది అధ్యాపకులు బదిలీపై వెళ్లగా, కళాశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం వారికి ఘనంగా వీడ్కోలు పలికారు. కళాశాలలో రిపోర్ట్ చేసిన అధ్యాపకులు, అధ్యాపకేత సిబ్బందికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేఎస్ఎస్ రత్నప్రసాద్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సెమినార్ హాలులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తారా కుటుంబంలోకి స్వాగతం పలుకుతున్నామని, ఇకపై తామందరం ఒక కుటుంబంలా సమన్వయంతో కళాశాల అభివృద్ధికి, విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దేందుకు పని చేయాల్సిన అవసరం ఉన్నదన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ జగదీశ్వర్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

మారుతీరావు సేవలు అభినందనీయం

విద్యార్థికి స్కాలర్‌షిప్ అందిస్తున్న దృశ్యం

హత్నూర, ఆగస్టు 1: పుట్టిన ఊరుకు సేవ చేయాలన్న సంకల్పంతో అజయ్ మారుతీరావు చేస్తున్న సేవలు అభినందనీయమని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి అన్నారు. గురువారం హత్నూరలో ఆయన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం మినీ వాటర్ ట్యాంక్, స్ట్రీట్ లైట్ల పంపిణీ, మహిళా సమాఖ్య సభ్యులకు ప్రశంసాపత్రాలు అందించారు. పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందించారు. కార్యక్రమంలో మెదక్ డీసీసీ అధ్యక్షుడు అంజనేయులు గౌడ్, నాయకులు కృష్ణ, వీరాస్వామి గౌడ్, ఆకుల కిష్టయ్య, వెంకటేశ్, దర్గేశ్వర్ రెడ్డి, నరేందర్, పెంటేష్, రాములు, పెంటయ్య, చెన్నారెడ్డి, సాయికుమార్ పాల్గొన్నారు.

ఉచిత టోల్ పాసులు ఇవ్వాలి

గుమ్మడిదల, ఆగస్టు 1: టోల్‌ప్లాజా పరిధి నుంచి 20 కి.మీటర్ల పరిధిలోని గ్రామాల వారికి ఉచిత టోల్ పాసులు ఇవ్వాలని బీజేపీ జిల్లా, మండల నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. గురువారం గుమ్మడిదల మండలంలోని టోల్‌ప్లాజా నుంచి 20 కి.మీటర్ల పరిధిలో ఉన్న గ్రామాలకు చెందిన వాహనదారులకు ఉచిత టోల్ పాసులు ఇవ్వాలని బీజేపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, జిల్లా నాయకులు ఆదెల్లి రవీందర్, రాజశేఖర్, గిద్దరాజు, ప్రతాప్‌రెడ్డి, మండల అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి టోల్ ప్లాజా మేనేజర్ రాజేందర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అనంత్‌రావు, ఉపాధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి, నాయకులు అశోక్, రాంరెడ్డి, రాజిరెడ్డి, సోర సుజనలక్ష్మి, కవిత, ఉదయ్‌కుమార్, రాజు, కావలి ఐలయ్య, సుధాకర్ పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ప్రశాంతత

క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి భవానీచంద్ర

సంగారెడ్డి, ఆగస్టు 1: శారీరక దారుఢ్యం, మానసిక ప్రశాంతతకు క్రీడలు దోహదం చేస్తాయని జిల్లా ప్రధాన న్యాయమూర్తి భవానిచంద్ర అన్నారు. గురువారం జిల్లా కోర్టులో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహించే క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ క్రీడలను చిన్నతనం నుంచే పిల్లలకు అలవాటు చేయాలన్నారు. కార్యక్రమంలో క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల కార్యదర్శి అశోక్, సభ్యులు పాల్గొన్నారు.

సుప్రీం తీర్పుపై సర్వత్రా హర్షణీయం

సంగారెడ్డిలో సంబురాలు చేసుకున్న మాదిగ కుల సంఘాల నాయకులు

సంగారెడ్డి, ఆగస్టు 1: మాదిగ, మాదిగ ఉపకులాల వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పుతో 30 ఏండ్ల నిరీక్షణకు తెరడిందని మాదిగ, మాదిగ ఉపకులాల నాయకులు సంబరాలు చేసుకున్నారు. గురువారం ఎమ్మార్పీఎస్, డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్, సమతా సంఘాల ఆధ్వర్యంలో మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిరంజీవి, జిల్లా ఉపాధ్యక్షుడు రాజీవ్, మహిళా నాయకురాలు గీత మాదిగ, సమతా సంఘం నాయకులు డప్పోల్ల రమేశ్, నాయకులు కృష్ణ, ఇమ్మయ్య, వేణుగోపాల్, మొగులయ్య, కుమార్, మాణిక్యం, మోహన్, లింగం, ప్రశాంత్, కృష్ణంరాజు, సడాకుల కృష్ణ, అర్జునయ్య, ఎల్లయ్య, శ్రీను, ఆనంద్, జనార్దన్ ఉన్నారు.

బాలకార్మిక నిర్మూలనే లక్ష్యం

సంగారెడ్డి, ఆగస్టు 1: బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకే ఆపరేషన్ ముస్కాన్ అని ఎస్పీ చెన్నూరి రూపేశ్ అన్నారు. గురువారం ఎస్పీ కార్యాలయంలో ఆపరేషన్ ముస్కాన్ టీంలో భాగస్వాములైన వివిధ శాఖల అధికారులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ ముస్కాన్ కింద నెల రోజుల్లో 66మంది బాలలకు విముక్తి కల్పించి, అందుకు బాధ్యులైన యాజమానులు 23 మందిపై కేసులు నమోదు చేసి నట్లు పేర్కొన్నారు. ఇందులో పోలీస్, చైల్డ్ లేబర్, సీడబ్ల్యూసీ, డీసీపీయూ, విద్య, చైల్డ్ కేర్ ఇన్‌స్టిట్యూషన్ శాఖల అధికారులు, సిబ్బంది పాత్ర ఎనలేనిదన్నారు. బాలకార్మికులు కనిపిస్తే చైల్డ్‌లైన్ నంబర్ 1098 లేదా, డయల్100కు సమాచారం ఇవ్వాలని కోరారు.

ఈఎస్ఐ దవాఖానలు నిర్మించాలి

రీజినల్ డైరెక్టర్ రేణుకకు వినతిపత్రం ఇచ్చిన బీఎంఎస్ నాయకులు

సంగారెడ్డి, ఆగస్టు 1: ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సంగారెడ్డి, జహీరాబాద్, హత్నూరా, తూప్రాన్ తదితర ప్రాంతాల్లో ఈఎస్ఐ దవాఖానలను ఏర్పాటు చేసి కార్మికులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరుతూ తెలంగాణ రీజినల్ డైరెక్టర్ రేణుకా ప్రసాద్‌కు వినతిపత్రం ఇచ్చారు. గురువారం జిల్లా కేంద్రం నుంచి హైదరాబాద్‌కు బీఎంఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నరసింహారెడ్డి, మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు తరలి వెళ్లి ఎస్ఐ రీజినల్ కార్యాలయంలో డైరెక్టర్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. సంగారెడ్డి, జహీరాబాద్, సదాశివపేట, హత్నూర మండలాలతోపాటు ఐడీఏ పాశమైలారం పరిశ్రమలు, విద్యాసంస్థలు, ప్రైవేటు దవాఖానలలో వేల మంది కార్మికులు పనిచేస్తున్నారన్నారు. సంగారెడ్డికి మంజూరైన వంద పడకల ఈఎస్ఐ దవాఖాన నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

టిప్పర్ కింద పడి మహిళ మృతి

రామచంద్రాపురం, ఆగస్టు 1: టిప్పర్ కింద పడి ఓ మహిళ మృతి చెందిన ఘటన ఆర్సీపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బీరంగూడలోని వందనపురి కాలనీకి చెందిన నిర్మల(52), అల్లుడు సునీల్‌తో కలిసి గురువారం తెల్లవారుజామున లింగంపల్లి రైల్వేస్టేషన్‌కు వెళ్తున్నారు. ఈ క్రమంలో భెల్ చౌరస్తా వద్ద వారి వెనకాల నుంచి అతివేగంగా, అజాగ్రత్తగా వచ్చిన టిప్పర్ వారు వెళ్తున్న బైక్‌ని వెనకాల నుంచి ఢీకొట్టింది. కొద్దిదూరం గుంజుకొని వెళ